ప్రజాశక్తి

శనివారం 6 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

స్క్రబ్‌టైఫస్ టెన్షన్

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- జిల్లాలో 12 కేసులు నమోదు
- ఎవరికీ ప్రాణాపాయం లేదు..: డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్క్రబ్ టైఫస్ టెన్షన్ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నల్లిని పోలిన క్రిమి ఈ వ్యాధికి కారణమవుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే కేసుల సంఖ్య పెరిగటంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12 మంది వ్యాధి బారిన పడి.. చికిత్స పొందుతున్నారు. వీరిలో పది మందికి ఇతర జిల్లాల్లో వ్యాధి సోకగా.. ఇక్కడ చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరికి ఇక్కడే వ్యాధి సోకింది. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉన్నామని, బాధితులెవరికీ ప్రాణాపాయం లేదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి చెబుతున్నారు.

నల్లిని పోలిన క్రిమి ఈ వ్యాధికి కారణమవుతోంది. ఎక్కువ శాతం పిల్లలపై ప్రభావం చూపుతోంది. చికిత్సల్లో జాప్యం జరిగితే అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొన్నిసార్లు మరణానికీ దారితీయవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రధాన లక్షణాలు..

- చలి లేదా వణుకుతో కూడిన జ్వరం
- తీవ్రమైన ఒళ్లనొప్పులు, కండరాల నొప్పి
- తీవ్రమైన తలనొప్పి
- చర్మంపై దద్దుర్లు, దగ్గు, అలసట

ఎలా సోకుతుందంటే..

డెంగీ జ్వరం మాదిరిగానే ఒళ్లు నొప్పులు, జీర్ణసమస్యలు ఉంటాయి. వాంతులు, 3లో

ఎవరికీ ప్రాణాపాయం లేదు..

డిఎంహెచ్‌ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

జిల్లాలో మొత్తం 12 కేసులు నమోదయ్యాయి. వీటిలో పది కేసులకు సంబంధించి బయట జిల్లాల్లో వ్యాధి సోకగా.. ఇక్కడికి వచ్చి చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరు బాధితులు జిల్లాకు చెందిన వారే.. ఈ 12 మందికీ మెరుగైన వైద్యం అందిస్తున్నాం.. ఎవరికీ ప్రాణాపాయం లేదు..

ఉపన్యాసాలతో సరి.!

- ముగిసిన పేరెంట్స్ మీటింగులు
- మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరైనా అన్నిచోట్లా ఇదే తంతు
- సమస్యలపై తల్లిదండ్రులు నోరువిప్పే అవకాశం దాదాపుగా శూన్యం

కొణిజేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలోమాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పాఠశాలల్లో పేరెంట్స్, ఉపాధ్యాయుల మీటింగులను శుక్రవారంనాడు పెద్దఎత్తున నిర్వహించారు. విద్యాశాఖ అన్ని పాఠశాలల్లో ఈ సమావేశాలు ఏర్పాటు చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచి ఏర్పాటు చేసిన ఈ సమావేశాల్లో పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థులకు అందించే విద్య తీరుతెన్నులు, ఇతర సమస్యలపై చర్చ సాగాలి. పరస్పర అవగాహన పెరగాలి. విద్యార్థుల నడవడికపైనా చర్చ నడవాలి. ఉన్నత ప్రమాణాల కోసం ఏం చేయాలో అక్కడ చర్చ జరగాలి. అందుకు ఈ మీటింగులు వేదికలుగా ఉండాల్సిన తరుణం. అయితే శుక్రవారం నాడు జిల్లావ్యాప్తంగా జరిగిన పేరెంట్స్ మీటింగులు అన్నీ మొక్కుబడిగా సాగాయి.

పేరెంట్స్, టీచర్స్ మీటింగులకు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కలెక్టర్ మొదలు ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు. అన్ని చోట్లా ఒకటే తంతు. ఎక్కడా సమస్యలపై చర్చ సాగలేదు. తల్లిదండ్రులు మాట్లాడే అవకాశమే రాలేదు. ఎవరు ఏం మాట్లాడాలో కూడా స్పష్టత లేదు. అధికారులు ముందుగానే ప్లాన్ ప్రకారం వీటిని నిర్వహించారు. ఎక్కడా సమస్యలపై నోరువిప్పకుండా జాగ్రత్త పడ్డారు. పాఠశాలల్లో పలానా సమస్య ఉందనే విషయం ఎక్కడా వెలుగులోకి రాలేదు. అంటే ఎవరైనా మాట్లాడాలని భావించినా అవకాశం ఇవ్వలేదు. మంత్రి డోలావీరాంజనేయస్వామి తన నియోజకవర్గంలోని టంగుటూరు మండలం కొణిజేడు పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రితో పాటు కలెక్టర్ రాజాబాబు ఇక్కడ కార్యక్రమానికి హాజరయ్యారు. ఒక మహిళ మాత్రమే రెండు మాటలు సానుకూలంగా మాట్లాడారు. ఇంకెవరూ సమస్యలపైనా, ఇతర అంశాలపైనా మాట్లాడలేదు. హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామాల్లో పాఠశాలలు ఆహ్లాదకరంగానూ, ఏ సమస్య లేకుండా ఉంటే ప్రైవేటు విద్యాసంస్థల వైపు ఎందుకు వెళుతున్నారనే విషయాలపై ఎక్కడా చర్చ సాగలేదు. ప్రభుత్వ విద్యావిధానాన్ని బలోపేతం చేయాలనే అంశాలు ఈ భేటీలలో చర్చ శూన్యం. గురువారంనాడు విద్యారంగంలోని సమస్యలపై విద్యార్థి సంఘాలు జిల్లా బంద్ కూడా నిర్వహించాయి. అనేక సమస్యలను విద్యార్థి సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నా పట్టించుకోనందునే ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇలాంటి అంశాలపై దృష్టి లేదు. అంతా ప్రభుత్వ ప్రచారమే సాగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యారంగానికి 3లో

నెరవేరని పాలకుల హామీ

- అరకొరగా సాగిన నల్లబర్లీ కొనుగోళ్లు
- జిల్లాలో మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది 13,450 మెట్రిక్ టన్నులు మాత్రమే..
- రైతుల వద్ద ఇంకా 20 వేల మెట్రిక్ టన్నుల పొగాకు

రైతుల ఇళ్ల వద్ద నిల్వ ఉన్న నల్లబర్లీ పొగాకు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'పొగాకు రైతులెవరూ అధైర్యపడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది.. చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటాం' అని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఈ ఏడాది మే నెల నుంచి రైతులకు పలు సందర్భాల్లో హామీ ఇస్తూ వచ్చారు. రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే ఏలూరి విశ్వప్రయత్నం చేశారు. కానీ ఇచ్చిన హామీ నెరవేరిన పరిస్థితి లేకపోయింది.

గత సీజన్‌లో రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. జిల్లాలో సాధారణ పొగాకు సాగు విస్తీర్ణం 17 వేల ఎకరాలు కాగా 70 వేల ఎకరాల్లో నల్లబర్లీ పొగాకు సాగు చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో పొగాకు కొనుగోళ్లు మందగించాయంటూ నల్లబర్లీ పొగాకును కొనేందుకు ప్రైవేట్ కంపెనీలు ముందుకు రాలేదు. రైతుల ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే జూన్ నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టింది. రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు చివరి ఆకు వరకూ కొనుగోలు చేస్తామని మంత్రులు, ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. ఇందుకోసం రూ.273 కోట్లు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాలో బర్లీ పొగాకు కొనుగోళ్లు ఏడు కేంద్రాలతో ప్రారంభించి.. మొత్తం 58 కేంద్రాల ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టారు. అందుబాటులో ఉన్న గోదాములన్నీ నిండిపోవడంతో జిల్లాలోని రైతులు పక్క జిల్లాలకు వెళ్లి పొగాకు అమ్మకాలు చేశారు. చివరకూ ఇచ్చిన హామీ నుంచి ప్రభుత్వం అర్ధాంతరంగా వైదొలిగింది. మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు ప్రారంభించే నాటికి జిల్లాలో 74 వేల మెట్రిక్ టన్నుల పొగాకు రైతుల వద్ద ఉందని లెక్కలు వేశారు. బర్లీ పొగాకును ఐటీసీ, జీపీఐ సంస్థలు కలిపి 25 వేల టన్నులు, చిన్న కంపెనీలు 20 వేల టన్నుల చొప్పున కొంటారని మంత్రులు అప్పట్లో చెప్పారు. ఈ మేరకు 29 వేల మెట్రిక్ టన్నుల నల్లబర్లీని ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనాల్సి ఉంది. కానీ రైతుల వద్ద నిల్వ ఉన్న నల్లబర్లీ పొగాకు కొనుగోలు లక్ష్యాన్ని 13,600 టన్నులకు పరిమితం చేసింది. చివరకు నిధులు లేమి, గోదాములు అందుబాటులో లేక 13,450 మెట్రిక్ టన్నుల కొనుగోలుకే పరిమితమైంది. ప్రభుత్వం తాను కొనలేకపోయినా ప్రైవేట్ కంపెనీల చేత కూడా పొగాకును కొనిపించలేకపోయింది. దీంతో రైతుల వద్ద సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల మేర నల్లబర్లీ నిల్వలు 3లో

ప్రజలకు మెరుగైన వైద్యం

- ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేలా చర్యలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సంతమాగులూరులో రూ.1.65 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రులు సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఆరు పడకల ఆసుపత్రి భవనం ప్రారంభ సూచికగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. నూతన భవనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, వైద్య సదుపాయాలను పరిశీలించారు. అనంతరం రూ.43.6 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 500 సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం పాత మాగులూరు, సంతమాగులూరు గ్రామాల మధ్యలో ఎంపీ నిధులు 30 లక్షల రూపాయల అంచనాతో నిర్మించిన హిందూ కర్మశాల భవనాన్ని వారు ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులు కాగితాలకు మాత్రమే పరిమితమయ్యాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించింది లేదన్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చాలా అవసరమన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి కట్టుబడి ఉందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 38 సబ్ సెంటర్‌లను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతోనే అద్దంకిలో డయాలసిస్, ఎయిడ్స్ కేంద్రాలు ఏర్పాటు జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రాసంగలపాడు, ఏల్చూరు, వైదన గ్రామాలలో కూడా 3లో

యర్రగొండపాలెంలో 'జల సురక్ష మాసం'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో జల సురక్షమాసం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎరిక్షన్‌బాబు స్వయంగా హెడ్ రెగ్యులేటర్ ట్యాంక్‌ను ఎక్కి పరిశీలించారు. ట్యాంకులో నిల్వ ఉన్న నీటి స్థాయి, నిర్వహణ విధానం, పరిశుభ్రతను నిశితంగా పరిశీలించారు. ట్యాంకు పరిసర ప్రాంతాల్లో ఉన్న పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ పని తీరుపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నీరు అమూల్యమైన వనరు. నీటిని నిర్లక్ష్యంగా వృథా చేయడం వల్ల రానున్న రోజుల్లో తీవ్రమైన కొరత ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపిడివో బండారు శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి రామ సుబ్బయ్య, టిడిపి మండల కన్వీనర్ చిట్టేళ వెంగళరెడ్డి, నాయకులు మంత్రునాయక్, మెడబలిమి అచ్యుతరావు, కంచర్ల సత్యనారాయణగౌడ్, చేదూరి కిశోర్, యల్లయ్య, కొత్తమాసు సుబ్రమణ్యం, వేగినాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశీలిస్తున్న ఎరిక్షన్‌బాబు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని మంగమూరు రోడ్డులోనున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో 70 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద మంజూరైన రూ.44,51,658 ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-మార్కాపురం: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని డిడిఓ బాలునాయక్ కోరారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో శిక్షణ తరగతులు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడారు.

నైతిక విలువలు అవసరం

ప్రజాశక్తి-కొమరోలు

సమాజంలో విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో అవసరమని గోడి ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచన మేరకు గ్రామంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 మీటింగ్‌లో కొమరోలు గోడి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోడి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమ స్కూల్ కమిటీ చైర్మన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తోట వెంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి ఎంపీపీ అమూల్య హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **RAMIREDDY VENKATA REDDY,** No. 2612145F, Hav (11 Madras), S/o **RAMIREDDY KOTI REDDY, R/o VPO Sivapuram, Devarajugattu, Prakasam District, Andhra Pradesh-523320,** declare that my son's name wrongly entered as **R AJAY GOWTHAM REDDY** in my **MRC** records is correct as **RAMIREDDY AJAY GOWTHAM REDDY** as per all educational and government records. Both names refer to one and the same person.

CHANGE OF NAME

I, **RAMIREDDY VENKTA REDDY,** No. 2612145F, Hav (11 Madras), S/o **RAMIREDDY KOTI REDDY, R/o VPO Sivapuram, Devarajugattu Village, Peddaraveedu Mandal, Prakasam District, Andhra Pradesh-523320,** have changed my name is entered in my army service records **RAMIREDDY VENKTA REDDY** instead of **RAMIREDDY VENKATA REDDY** due to educational certificates and other government records of the name in the civil documents. My correct name is **RAMIREDDY VENKATA REDDY** which are correct.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి. నెం:10/2025

దేవిశెట్టి వెంకటసుబ్బారావు
దేవిశెట్టి ప్రవీణ్‌కుమార్
దేవిశెట్టి కార్తీక్‌కుమార్ .... పిటీషనర్స్
వర్సెస్
నిల్ .... రెస్పాండెంట్స్

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం మార్కాపురం గ్రామానికి చెందిన దేవిశెట్టి రాజ్యలక్ష్మి, భర్త: దేవిశెట్టి వెంకటసుబ్బారావు అను ఆమె 03/04/2021న మరణించియున్నారు. పిటీషనర్స్ యొక్క భార్య మరియు తల్లి గారైన దేవిశెట్టి రాజ్యలక్ష్మి పేరు మీద 'శాబ్ నైఫ్' షేర్లు కలవు. దేవిశెట్టి రాజ్యలక్ష్మి గారికి భర్త గారైన దేవిశెట్టి వెంకటసుబ్బారావు, కుమారులైన దేవిశెట్టి ప్రవీణ్‌కుమార్ దేవిశెట్టి కర్తీక్‌కుమార్ అను ఇరువురు సంతానం కలరు. ఈ పిటీషనర్స్ మాత్రమే. ఆమె యొక్క షేర్లకు హక్కుదారులు. అందు వలన పిటీషనర్స్ పై కోర్టు యందు ఎస్.ఓ.పి. కొరకు దాఖలు చేసియున్నారు. దీనిపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల వాయిదా తేదీ: 08-01-2026న ఉదయం 10:00 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా: 08-01-2026

టి.శివప్రసాద్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9642781036.

CHANGE OF NAME

I, DARSI MALLIKARJUNA RAO (OLD NAME), S/O RADHAKRISHNAIAH resident of 19-1-100, Kandukur, Prakasam District, Pin Code - 523105, Andhra Pradesh, India.
I have Changed my name as
DARSI MALLIKHARJUNA
(NEW NAME) S/O RADHAKRISHNAIAH
Hereafter my name is known as
DARSI MALLIKHARJUNA
(NEW NAME) S/O RADHAKRISHNAIAH.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P.No. 126 / 2012
O.S.No. 10 / 1999

కొల్లా సుందరమ్మ - పిటీషనరు / వాది
వర్సెస్
1. కొల్లా నారాయణ (చైడ్) & వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
ఆర్8. రావెళ్ల ప్రభావతి,
భర్త [illegible] రావు, [illegible] గ్రామం,
[illegible] మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలోని పిటీషనులో మీరు ప్రతివాది / రెస్పాండెంటుగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వారి నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు చేసి, పై నంబరు దావాను తేది: 18-12-2025 కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం గం|| 10.30 నిలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 18-12-2025

ఇట్లు
సి.హెచ్.హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P.No. 126 / 2012
O.S.No. 10 / 1999

అత్తోటి వెంకటేశ్వర్లు - వాది
వర్సెస్
1. లక్ష్మి ఆయిల్ మిల్ R/By it's మేనేజింగ్ పార్ట్‌నర్ కూరపాటి వెంకటేశ్వర్లు & వగైరా - ప్రతివాదులు

టు,
ఆర్6. పాతిబండ్ల సురేష్, తండ్రి లేట్ రంగయ్య,
ఆర్7. పాతిబండ్ల శ్రీను, తండ్రి లేట్ రంగయ్య,
C/o పేరవల్లి భరత్ భూషణ్, దేశాయిపేట,
1st లైన్ [illegible] నగర్, వేటపాలెం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వారి నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు చేసి, పై నంబరు దావాను తేది: 18-12-2025 కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం గం|| 10.30 నిలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 18-12-2025

ఇట్లు
సి.హెచ్.హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 347/2025

మొగిలి లక్ష్మినరసమ్మ ...... వాది
వర్సెస్
తాళ్లూరి ఆదిలక్ష్మి ... ప్రతివాది

టు,
తాళ్లూరి ఆదిలక్ష్మి, భర్త: హనుమంతరావు,
గవర్నమెంట్ టీచర్, 2వ లైన్, గిరిజన కార్పొరేషన్,
ఎస్.టి.కాలనీ, పెద్దదోర్నాల గ్రామం మరియు
మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా వేయగా, కోర్టు వారు దావా సమనులు జారీ చేయగా, నీకు ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున తేదీ: 15-12-2025 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 15-12-2025
మార్కాపురం **ఇ.శారద,**
అడ్వకేట్, మార్కాపురం.

Notice Under Order 5 Rule 1&5 Of C. P. C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.253/2022

అరిగెల వెంకటరమణమ్మ వగైరాలు ... వాదులు
Vs
అరిగెల కోటేశ్వరరావు వగైరాలు ... ప్రతివాదులు

ప్రతివాదులు 7 మరియు 15: -

7వ ప్రతివాది: అరిగెల ప్రణీత్ తండ్రి కోటేశ్వరరావు R/o డోర్ నెంబర్. 8-356/43 సుందర్‌నగర్, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

15వ ప్రతివాది: మేడం పెద్ద కోటిరెడ్డి తండ్రి మాలకొండ రెడ్డి, R/o కొత్త రెడ్డిపాలెం గ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ నావాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:15-12-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గానీ, పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసు కొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 15-12-2025 ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9032270354

Notice Under Order 5 Rule 1&5 Of C. P. C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 99/2022

అనుముల క్రాంతి కుమార్ .... వాది
Vs
శీలం ప్రసాద్ ..... ప్రతివాది

ప్రతివాది:-

శీలం ప్రసాద్ తండ్రి జాలయ్య
R/o సీనియర్ అసిస్టెంట్ ,మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్ ,సంతమాగులూరు విలేజ్, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ నా వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:12-12-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గానీ, పైకోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసు కొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 12-12-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9032270354

CHANGE OF NAME

I **SRIPATHI SIVAIAH,** S/o **VENKATAIAH**, (Ex.Army Service No. 15313315N Rank NK), aged about 49 years, resident of D.No. 393B, Power office back side, Markapur Town and Mandal, Prakasam Dt, A.P. My Son name was wrongly entered as **SRIPATHI CHITANYA TEJA.** My son SSC Certificate and also Aadhar card entered correct Name as **SREEPATHI CHITANYA TEJA.** This is correct to the best of my knowledge.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఏ.నెంబర్: 302/2025.
ఓ.ఎస్.నెంబర్:54/2025

గోగుల తిరుపతమ్మ మరియు బత్తుల సుశీల .... వాదులు
వర్సెస్
కానాల ఆదెమ్మ వగైరా ...ప్రతివాదులు

To,
D1/ R1) కానాల ఆదెమ్మ, భర్త శ్రీను,
రాజుపాలెం గ్రామం, H/o పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారము కోరి పై నెంబర్ దావా చేసి ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ. నెంబర్:302/2025 పిటిషన్ దాఖలు చేయగా పై రెండు వ్యాజ్యములో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై రెండు వ్యాజ్యములను తే:08-12-2025నకు వాయిదా వేసి ఉన్నారు. పైరెండు వ్యాజ్యములలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైన తెలిపిన తేదీన ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని కోర్టువారి ముందు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేది : 06-12-2025
వాయిదా తేది : 09-12-2025 ఇట్లు
ఉడుముల లక్ష్మీరెడ్డి, B.A. B.L.
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No :82/ 2025

ది మేనేజర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...వాది
వర్సెస్
1.పల్లా వెంకాయమ్మ వగైరా ...ప్రతివాదులు

To
1. పల్లా వెంకాయమ్మ భర్త సోమేశ్వరరావు,
2. పల్లా రాంబాబు తండ్రి సోమేశ్వరరావు,
1,2 వారలు డోర్ నెంబర్:10-50-5,
ఎల్ఐసి జహంగీర్ భాష స్ట్రీట్, విశ్వనాథపురం,
పొదిలి, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మీలో ఒకటవ వారి భర్త రెండవ వారి తండ్రి అయిన పల్లా సోమేశ్వరరావు 06-03-2020వ తేదీన బ్యాంకులో రెండు లక్షల రూపాయలు రుణం తీసుకొని చెల్లించక మరణించినాడు. వాది, పల్లా సోమేశ్వర రావు వారసులైన మీపైన దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున పై దావాను తే:09-12-2025ది నకు వాయిదా వేసి ఉన్నారు. కావున పై దావా లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైన తెలిపిన తేదీన ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేది : 06-12-2025
వాయిదా తేది : 09-12-2025 ఇట్లు
ఉడుముల లక్ష్మీరెడ్డి, B.A. B.L.
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059.

అక్కడ ఆదమరిస్తే.. అంతే..

- జాతీయ రహదారిపై గుంతలు
- తరచూ ప్రమాదాలు
- మృత్యుదారిగా రన్‌వే

ఆ రన్‌వే మృత్యుదారిగా మారింది. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు క్షతగాత్రులుగా మిగులు తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు...

ప్రజాశక్తి-సింగరాయకొండ

అత్యవసర సమయాల్లో విమానాలు దిగేందుకు సింగరాయకొండ మండల పరిధిలోని కనుమళ్ల వద్ద కలికివాయ వరకూ సుమారు రెండున్నర కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారిపై రన్‌వే నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సిమెంట్‌తో రోడ్డుతో రన్‌వే పనులు ప్రారంభించారు. అందు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. రన్‌వే నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. ఫలితంగా పనులు మధ్యలోనే నిలిచి పోయాయి. రన్‌వే పనులు పూర్తి చేయించేందుకు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తీవ్రంగా కృషి చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర బందాలు రన్‌వేను పరిశీలించి అది పనికిరాదని నిర్ధారించారు. మరోసారి టెండర్లు పిలిపించి వెడల్పు చేసి మలుపులు లేకుండా చేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. రన్‌వే కోసం నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రస్తుతం గుంతల మయంగా మారింది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

రన్‌వేపై ఉన్న గుంతలు

సంబంధిత అధికారులు ఇక్కడ కార్యాలయాన్ని ఖాళీ చేసి నెల్లూరు వెళ్లిపోయారు. కనుమళ్ల జంక్షన్ వద్ద ఉన్న రన్‌వే ప్రమాదాలకు నిలయంగా మారింది. కనుమళ్ల నుంచి శింగరాయకొండకు రావాలంటే రన్‌వే దాటి రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రన్‌వే దాటుతున్న సమయంలో వేగంగా వస్తున్న వాహనాల కారణంగా ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ఇక్కడ ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయని గతంలో జిల్లా ఎస్‌పిగా పనిచేసిన ఎఆర్.దామోదర్ స్వయంగా రన్‌వే ప్రాంతాన్ని పరిశీలించారు. అతివేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నట్లుగా గుర్తి అక్కడక్క వేగ నిరోధక బోర్డులు ఏర్పాటు చేయించారు. దీంతో కొన్ని రోజులపాటు ప్రమాదాలు తగ్గాయి. అనంతరం మళ్లీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కూడా రన్‌వేను పరిశీలించారు. ప్రమాదాలకు కారణం ఏమిటి? ఎందుకు జరుగుతున్నాయనే అంశంపై జాతీయ రహదారి అధికారులు, పోలీసులతో సమావేశం నిర్వహించారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. దీంతో పోలీసులు హెచ్చరిక బోర్డులు పెట్టి హడావుడి చేశారు. అయినప్పటికీ ఇక్కడ ప్రమాదాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. గత రెండు మూడు నెలలుగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇక్కడ సిమెంట్ రోడ్డు కావడంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మతి చెందుతున్నారు. రన్‌వేపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటి కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినప్పటికీ గుంతలకు మరమ్మతులు చేయించేవారు కనిపించడం లేదు. రాత్రి సమయంలో వేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల టంగుటూరు మండలానికి చెందిన సింగయ్య అనే వ్యక్తి కనుమళ్ల నుంచి హైదరాబాదుకు వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న సమయంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఆయన అక్కడికక్కడే మతి చెందాడు. పెట్రోల్ బంకులో పనిచేస్తున్న ఓ యువకుడు రన్‌వేపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మతి చెందాడు. సిమెంట్ రోడ్డు కారణంగా బలమైన దెబ్బలు తగిలి మృత్యు వాతపడుతున్నారు. మరో వ్యక్తి మోటార్ బైక్‌పై మరో వాహనం ఢీకొనడంతో కాలు పూర్తిగా విరిగిపోయింది. కనుమళ్ల గ్రామానికి చెందిన కల్లగుంట శ్రీను అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బైక్‌పై జాతీయ రహదారి దాటుతున్న సమయంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీ నాయక్ కారు రన్‌వే మధ్యలో వచ్చిన వాహనాన్ని ఢీకొట్టడంతో బోల్తా కొట్టింది. ఇద్దరు ఉద్యోగులకు గాలయ్యాయి. అధిక వేగం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వేగని తగ్గించే ప్రయత్నం చేస్తే ప్రమాదాలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించి ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.



మృతి చెందిన సింగయ్య (ఫైల్)

రన్‌వే ఇదే...

మృతిచెందిన కల్లగుంట శ్రీను (ఫైల్)

విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బైకును మరో బైకు ఢీకొన్న ఘటనలో ఓ విద్యార్థికి గాయాలయ్యాయి. ఈ ఘటన శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్ జంక్షన్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బాలాజీ నగరకు చెందిన కౌశిక్ అనే ఇంజినీరింగ్ విద్యార్థికి గాయ్యాలయాయి. కౌశిక్ బైక్‌పై కళాశాలకు వెళ్తున్నాడు. అదే సమయంలో బైకు ఢీకొంది. దీంతో కౌశిక్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు హాస్పిటల్‌కు తరలించారు. ఎస్‌ఐ బి. మహేంద్ర ఘటనా స్థలాన్ని పరిశీలించారు. టిడిపి మండల అధ్యక్షులు మించల బ్రహ్మయ్య , ఉప సర్పంచి నక్క బ్రహ్మేశ్వరరావు, వార్డు సభ్యులు గంజి సుబ్బారావు, కల్లగుంట నరసింహ ఆధ్వర్యంలో డ్రమ్ములు కొనుగోలు చేసి బాలాజీ నగర్ జంక్షన్ వద్ద ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేంద్ర తెలిపారు.



నివాళులర్పిస్తున్న కడియాల లలిత్ సాగర్

రామిరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-తాళ్ళూరు

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దర్శి మండల పరిధిలోని విఠలాపురం గ్రామానికి చెందిన మేడిగం రామిరెడ్డి అనే ఇంజినీరింగ్ విద్యార్థి మతి చెందాడు. విద్యార్థి మృతదేహాన్ని టిడిపి యువ నేత డాక్టర్ కడియాల లలిత సాగర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రమేష్, వేణు, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భైరవకోన ఆలయ ఆదాయం రూ. 5.63 లక్షలు

ప్రజాశక్తి -సిఎస్‌పురం రూరల్

ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రం భైరవకోన ఆలయ హుండీ ఆదాయం రూ.5,63,596 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ వంశీకష్ణారెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ ఇఒ వంశీకష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. రెండు నెలల 18 రోజులకు సంబంధించి రూ. 5,63,596 ఆదాయంగా వచ్చినట్లు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దులూరి వెంకటరాజు, రుద్రరాజు రాజేంద్ర, రణధీర్ వర్మ, అర్చకులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లూరమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.21.05 లక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలోని శ్రీ వల్లూరమ్మ దేవస్థానం హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. 118 రోజులకు గాను రూ.21,05,056 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్ వేణుగోపాలరావు తెలిపారు. 32 గ్రాముల బంగారం, 185 గ్రాముల వెండి సామగ్రి వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాలయ కమిటీ ఛైర్మన్ బొజ్జా శ్రీనివాసరావు, ధర్మకర్తలు, దేవాలయ కార్య నిర్వహణాధికారి బి. రమేష్, సేవా సమితి సభ్యులు, దేవాలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరని పాలకుల హామీ

(మొదటిపేజీ తరువాయి)

ఉండిపోయినట్లు తెలుస్తోంది. మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలో నల్లబర్లీ పొగాకు విక్రయం కోసం 16,739 మంది రైతులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ మార్క్‌ఫెడ్ 11,985 మంది రైతుల వద్ద నుంచి 13,450 టన్నుల పొగాకు కొనుగోలు చేశారు. ఈ మేరకు రూ.99 కోట్ల చెల్లింపులు జరిగాయి. రైతులకు ఇంకా కొంతమందికి నగదు చెల్లింపులు జరగాల్సి ఉంది. మొత్తంగా చూస్తే నల్లబర్లీ కొనుగోలు కోసం రాష్ట్రప్రభుత్వం రూ.273 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంలో ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిధిలో సుమారు రూ 140 కోట్ల మేర మాత్రమే పొగాకు కొనుగోళ్లు జరిపింది. దీంతో రాష్ట్రప్రభుత్వం పొగాకు రైతులకిచ్చిన హామీ నుంచి వైదొలిగినట్లయింది. కాగా రైతుల వద్ద పొగాకు నిల్వలు ఉన్న నేపథ్యంలో బాపట్ల జిల్లా నుంచి మరో 10 వేల మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలుకు అనుమతి కోరుతూ గత అక్టోబరు నెలలో మార్క్‌ఫెడ్ అధికారులు రాష్ట్రప్రభుత్వానికి అభ్యర్థన పంపారు. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో జిల్లాలో పొగాకు కొనుగోళ్లు నవంబరు నుంచి నిలిచిపోయాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొగాకు కొనేవారు లేక పొలంలో, ఇంట్లో, ఇంటి ముందు నిల్వ ఉన్న నల్లబర్లీ పొగాకు మండెలు రైతులను నిద్రకు దూరం చేస్తున్నాయి. రైతుల వద్ద మిగిలి ఉన్న నల్లబర్లీ పొగాకు సంగతి ఏమిటనేది కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ప్రజలకు మెరుగైన వైద్యం

(మొదటిపేజీ తరువాయి)

స్థలసేకరణ చేసి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య రంగాన్ని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వై.యలమంద, సర్పంచి పుచ్చకాయల నాగేశ్వరావు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఏపీ కె పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, డీఈవో పురుషోత్తం, గంగాధర్, తహశీల్దార్ కే.రవిబాబు, ఎంపీడీవో జ్యోతిర్మయి, ఎంఈఓ కోటేశ్వరరావు, డాక్టర్ నిర్మల్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాసాలతో సరి.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఎంతో చేస్తుందని చెప్పారు. సాదాసీదా ఉపన్యాసాలతోనే ముగించారు. ఒంగోలులో పివిఆర్ స్కూలులోనూ భారీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే దామచర్ల హాజరయ్యారు. ఇక్కడా ఆయన ఉపన్యాసమే ప్రధాన ఎజెండా నడిచింది. పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీలు కూడా ఉన్నాయి. వీటి పాత్రపైనా చర్చ లేదు. వాస్తవానికి పాఠశాలల్లో అదనపు గదులు, ఉపాధ్యాయుల పోస్టులు, బాతురూములు, తాగునీళ్ల సమస్యలు అనేక చోట్ల ఉన్నాయి. చాలా చోట్ల భవనాలూ శిథిలావస్థకూ చేరాయి. వీటిపై ఇలాంటి సమావేశాల్లో చర్చ సాగితే ఫలితం ఉంటుంది. అలా కాకుండా ఇదేదో ప్రచార కార్యక్రమంలా హడావుడిగా వెళ్లి ఉపన్యాసాలు చెప్పి వచ్చినంత మాత్రాన ఏ ప్రయోజనం ఉండదని గుర్తించాలి.

స్క్రబ్‌టైఫస్ టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

వికారం, తలనొప్పి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణ యాంటిబయోటిక్స్‌తో వ్యాధి నయమవుతుంది. కొన్ని సార్లు ఐసియులో చేర్చవలసి ఉంటుంది. ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు. పాత మంచాలు, బొంతలు, దిండ్లు, పరుపులు, చీకటి ప్రదేశాలు, చెత్త నిండిన ప్రాంతాల్లో ఈ పురుగు జీవిస్తుంది. కుట్టినప్పుడు నల్లని మచ్చ ఏర్పడి పది రోజుల తర్వాత లక్షణాలు కన్పిస్తాయి.

జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

- ఈ వ్యాధి సోకే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.
- ఇంట్లోని పాత పరుపులు, దిండ్లు తీసివేయాలి. ఈ క్రిములు కన్పిస్తే ఇల్లంతా శుభ్రం చేయాలి.
- పిల్లలకు కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేయాలి.
- వ్యాధి నిర్ధారణకు వీల్‌ఫెలిక్స్ టెస్టు నారాయణగూడ ఐపిఎంలో అందుబాటులో ఉంది.

జిల్లాలో 12 కేసులు నమోదు

స్క్రబ్ టైఫస్ వ్యాధికి సంబంధించి జిల్లాలో 12 కేసులు నమోదయ్యాయి. కడప, కర్నూలు జిల్లాలకు వలస వెళ్లిన వారు వ్యాధి బారిన పడి.. ఇక్కడికి వచ్చి.. చికిత్స పొందుతున్నారు. ఇలాంటి వాళ్ల పది మంది ఉన్నారు. మరో ఇద్దరు జిల్లాలో వ్యాధి బారినపడ్డారు. వీరందరికీ వైద్య చికిత్సలు అందించేందుకు చర్యలు చేపట్టారు.



రక్త దాతలను అభినందిస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్త హీనతతో బాధపడుతున్న దామావారిపాలెంకు చెందిన ఆకుల వెంకట సుబ్బమ్మ (85) కు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కాగా వైద్యుల సూచన మేరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంకు ఛైర్మెన్, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు రక్తదానం చేశారు. మురళీ సుధాకరరావు వ్యక్తి గతంగా 22వ సారి రక్త దానం చేయడంపట్ల రోటరీ ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతు సంఘాల ప్రతినిధులు

ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

కౌలు రైతులు పండించినా, రైతుపేరుతో ఈ క్రాప్ నమోదైందనే నిబంధనలతో కౌలు రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య అన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు పరిష్కరించాలని రేపల్లె వ్యవసాయ కార్యాలయం వద్ద రైతు, కౌలు రైతు సంఘాల ప్రతినిధులు సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందచేశారు. ఎడిఎ ఎ లక్ష్మితో సమస్యలు పరిష్కారం చేయాలని ఫోను ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రామయ్య మాట్లాడుతూ భట్టిప్రోలు, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో ధాన్యం ప్రభుత్వం కొనుగోలులో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం చేయాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కౌలు రైతుల దగ్గర నిబంధనల పేరుతో కొనుగోలు చేయకపోవడంతో కొనుగోలు శాతం తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి నాగరాజు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పి మనోజ్, ఎం సత్యనారాయణ, బి అగస్టీన్, సిహెచ్ ప్రకాష్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గ్రామీణ రోడ్లను బలోపేతం చేసి ప్రజలు, రైతులకు సౌకర్యంగా ఉండేలా రెండు కీలక పనులకు అనుమతులు పొందినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రెండు రోడ్ల నిర్మాణానికి రూ.3.10 కోట్ల వ్యయంతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తంగా, అద్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కనీసం మరమ్మతులు కూడా చేయించలేదని అన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కారంచేడు, ఇంకొల్లు రోడ్డులోని కేశవరపాడు, జరుబుల వారిపాలెం గ్రామాల పరిధిలో సిసి రోడ్లు, కాల్వల నిర్మాణ పనులకు రూ.2.20 కోట్లు, యనమదల పరిధిలో బల్లికురవ, పొలూరు రోడ్డు నిర్మాణ పనులకు రూ.0.90 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ నిధులతో సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

'మధ్యాహ్న భోజనం' మంచిగా లేదు.!

ప్రజాశక్తి - పంగులూరు

పాఠశాల్లో మధ్యాహ్నం భోజనం సక్రమంగా ఉండటం లేదని, అదేమని ప్రశ్నిస్తే తాము చేసేది ఇంతే. ఎవరికైనా చెప్పుకోండి అంటూ విద్యార్థులను వంటమనిషి బెదిరిస్తున్నారని, ఇలాగైతే తమ పిల్లలను ప్రవేట్ స్కూళ్లకు పంపిస్తామంటూ పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల ఎదుట చెప్పారు. శుక్రవారం మెగా పేరెంట్స్ డే సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయుల ముందు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అన్నంలో పురుగులు కూడా వచ్చాయని చెప్పారు. వంట మనిషి ఇంటిదగ్గర కూరలు వండుకొని తీసుకొస్తున్నాడని, కూరల్లో తగినంత నూనె ఉండటం లేదని, కూరలు రుచికరంగా లేవని, భోజనం తినలేక పోతున్నారని తల్లిదండ్రులు చెప్పారు. తమ పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కావాలని, మంచి భోజనం తినకపోతే ఆరోగ్యం ఎలా ఉంటుందని విద్యార్థి భువనచంద్ర తల్లి అంజలి పేర్కొన్నారు. 7వ తరగతి విద్యార్థి సురగాని తరుణ్ కుమార్ తండ్రి కామేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు పాఠశాలల్లో అన్నం సరిగా

భోజనం బాగుండటం లేదని పిర్యాదు చేస్తున్న తల్లిదండ్రులు

తినటం లేదని చెప్పారు. తమ కుమారుడు ప్రతిసారి సోషల్ సబ్జెక్టులో ఫస్ట్ వచ్చేవాడని, ఈసారి ఫెయిల్ అయ్యాడని, ఎందువల్ల ఇలా జరుగుతుందని పొత్తూరు వంశీ తల్లి శ్రీలక్ష్మి ప్రశ్నించారు. కీర్తిపాటి ఆకాష్, అఖిల్ సంతోష్ అనే విద్యార్థులు మాట్లాడుతూ ఇంగ్లీషు టీచర్ సరిగా చెప్పటం లేదని అన్నారు. 10వ తరగతి విద్యార్థిని పరిమి కీర్తన తమ పాఠశాల్లో వాటర్ ప్లాంట్ సమస్య ఉందని చెప్పారు. ఆడపిల్లలను మగ పిల్లలు రకరకాల పేర్లతో పిలుస్తూ టీజ్ చేస్తున్నారని మరో విద్యార్థిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అనంతరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు. చదువు ఖరీదైన వస్తువుగా మారిపోయిందని, ప్రైవేట్ స్కూళ్లలో చదవాలంటే రూ.లక్షలకు లక్షలు ఖర్చు పెట్టాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఇచ్చి ఉచితంగా చదువు చెబుతుందని, దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు శనివారం నుండి వంద రోజులు ప్రణాళిక ప్రారంభం అవుతుందని చెప్పారు. ఉదయం 8 నుండి సాయంత్రం 5గంటల వరకు స్టడీ అవర్స్ జరుగుతాయని చెప్పారు. క్రిస్టమస్, సంక్రాంతికి మాత్రమే సెలవులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూపరాణి, మాజీ ఎంపీపీ నాగబోయిన రంగారావు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, డాక్టర్ బండారుపల్లి రమేష్, పూర్వ విద్యార్థి సంఘం నాయకులు తలపనేని రామాంజనేయులు, రావూరి రమేష్ బాబు, గుర్రం ఆదిశేకర్, ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, భాస్కర మూర్తి పాల్గొన్నారు.

విద్యా విప్లవానికి శంఖారావం

తల్లిదండ్రుల సమావేశాల్లో పర్చూరు, చీరాల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్య

ఎంఎల్ఎ ఏలూరికి స్వాగతం పలకుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - మార్టూరు

విద్యార్థుల భవిష్యత్తుకు సిఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అద్భుత అవకాశాలు కల్పించేలా బంగారు బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరు జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా రంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు పాఠశాలకు చేరుకున్న ఆయన పాఠశాల ఆవరణలో సౌకర్యాలు పరిశీలించారు. మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్ తక్షణమే అందుబాటులో తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు అందరికీ సరిపడేలా డైనింగ్ హాలు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. తరగతుల్లోకి వెళ్లి విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వసతులు, విద్యా విధానం, ర్యాంకింగ్ తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత గీతం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి తన చిన్ననాటి గురువు నంబెల్ కుమార్‌ను పూల మాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రూత్ మెర్సి జాయ్, ఎంఈఒ వస్రాం నాయక్, తహశీల్దారు ప్రశాంతి, ఎంపీడీఒ శ్రీనివాసరావు, టోల్గేట్ మేనేజర్ దీపిక, ఎస్ఎంసి ఛైర్మన్ ఇమామ్ వలి, వైస్ ఛైర్మన్ ఏసుపాదం, ఆదినారాయణ, ఫారుక్ పాల్గొన్నారు.

చీరాల : తల్లి దండ్రులు పిల్లలు అలవాట్లపైన, వారి కదలికల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి సంరక్షిస్తూ స్నేహితులుగా మమేకమైతే పిల్లల మానసిక ఎదుగుదల, అర్థమవుతుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. చీరాల, వేటపాలెం పాఠశాలల్లో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, దేవరకొండ సరోజిని అధ్యక్షతన జరిగిన మెగాపేరెంట్స్, టీచర్స్ మీటింగులో ఆయన మాట్లాడారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటి వరకు పాఠశాలల అభివృద్ధికై నిర్వహించిన కార్యక్రమాలు, వివిధ పోటీల్లో పిల్లలు విజయాలకు సంబంధించిన చిత్రాల ఆల్బమ్ చూసి ప్రశంసించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ మించాల సాంబశివ రావు, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, డాక్టర్ సజ్జా హేమలత, పిక్కి నారాయణ, వేటపాలెం పాఠశాల స్థలదాత పి అంజనీ కుమార్, ఎంఈఓ జెవి సుబ్బయ్య, జెడ్పిటిసి బండ్ల తిరుమల దేవి, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ యార్లగడ్డ సురేఖ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న చీరాల ఎంఎల్ఎ కొండయ్య

ఎంఎల్ఎ ఏలూరికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - పర్చూరు

ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును పర్చూరు గ్రామస్తులు, అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఆయనకు అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. పర్చూరు వేణుగోపాల స్వామి ఆలయం రూ.1.75 కోట్లు, భీమేశ్వరాలయంకు రూ.1.50 కోట్లు, దేవరపల్లి వేణుగోపాల స్వామి ఆలయానికి రూ.కోటి నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోడూరి శేష బ్రహ్మాచారి, కొల్లా బుల్లిబాబు, ఆకుల శ్రీనివాసరావు, ఆలయాల ఒఎ దామా నాగేశ్వరరావు, రావి రంగనాథ బాబు, భాను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

కొనుగోలు కేంద్రాల వద్ద ఎవ్వరికీ డబ్బు చెల్లించొద్దు

మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి -రేపల్లె

అనగాని సత్యప్రసాద్

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులకు గానీ, మిల్లర్లకు గానీ ఎవరికీ డబ్బు చెల్లించవద్దని మంత్రి అనగాని సత్యప్రసాద్ రైతులకు సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలన్నదే సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా ధాన్యం కొనుగోలుకు తగినన్ని కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అనినారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి పార్టీల గ్రామ, మండల స్థాయి నాయకులు, తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు మోసపోకుండా చూడాలని కోరారు. రైతుల నుంచి ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తిస్తే 87126 55890, 89856 49598 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎఒ కె వెంకటకృష్ణ

రసాయన ఎరువులు తగ్గించాలి

ప్రజాశక్తి - అద్దంకి

మిత్ర, శత్రు పురుగుల నిష్పత్తిని బట్టి సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోవాడలో నిర్వహించిన పొలంబడిలో ఆయన మాట్లాడారు. రసాయనిక పురుగు మందుల వాడకం వలన పంటకు మేలు చేసే తూనీగ, సాలీడు, కందిరీగ, అక్షింతల పురుగు వంటి మిత్ర పురుగులు చనిపోతున్నాయని, ఇవి పంటకు హాని చేసే శత్రు పురుగులను నియంత్రిస్తాయని తెలిపారు. పంటకు మేలు చేసే మిత్ర పురుగులు, హాని చేసే శత్రు పురుగులను ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఆరోగ్యవంతమైన నాణ్యమైన అధిక దిగుబడులు తక్కువ పెట్టుబడితో వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మి, ఎఇఒ రేణుక, పుట్టా సాంబశివరావు, నరిశెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు, నరిశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు..

విద్యార్థులను తీర్చిదిద్దాలి..

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బల్లికురవ

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతోనే అత్యంత, ఉన్నతమైన స్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభ చాటగలుగుతారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వి .కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తహశీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, రమేష్‌బాబు ఆయనను ఘనంగా స్వాగతించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంతమైన పల్లె సీమ వాతావరణంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో మమేకం కావటం చాలా ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ప్రతి విద్యార్థి భావి జీవితాన్ని అత్యున్నత స్థాయి లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వం

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. జిల్లా స్థాయిలో చెకుముకి పోటీలలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి..

- పేస్కేలు అమలు చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వీఆర్‌ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పే స్కేలు అమలు చేయాలని, ప్రమోషన్లు పూర్తిగా వీఆర్‌ఏల చేత భర్తీ చేయాలని, ఏళ్ల తరబడి కొనసాగుతున్న నామినీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్‌ఏలు శనివారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (59/86, సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో వీఆర్‌ఏలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీసాహెబ్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయాలన్నారు. వీఆర్‌ఏల అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్వోల ప్రమోట్ చేసే ప్రక్రియలో వీఆర్‌ఏ లకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా ఒక్క వీఆర్‌ఏ సమస్య కూడా పరిష్కరించలేదని విమర్శించారు. వీఆర్‌ఏలకు ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగలేదన్నారు. తెలంగాణలో వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేస్తూ ప్రభుత్వం ఆదుకుంటుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చదువుకున్న వీఆర్‌ఏలు వీఆర్వోగా ప్రమోషన్ కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. నామినీ సమస్యను ప్రభుత్వమే సష్టించి, సంవత్సరాల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని గుర్తించడం లేదని మండిపడ్డారు. సంఘం గౌరవాధ్యక్షులు గంటినపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్మెన్ పోస్టులను ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా వీఆర్‌ఏల ద్వారానే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏలకు అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధ తం అవుతాయని హెచ్చరించారు. ధర్నాకు అధ్యక్షత వహించిన పి.జ్యోతి వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని వీఆర్‌ఏల కీలక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సోములు,చంద్ర, నాగేంద్ర, సుందర్‌రావు, శివయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

శాస్త్రీయ దృక్పథంతో రచనలు సాగాలి

రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సామాజిక వాస్తవ అంశాలకు దర్పణం పెట్టే విధంగా రచయితలు, కవులు వారి రచనలు సాగించాలని, శాస్త్రీయ దక్పథానికి అనువుగా రచనలు ఉండాలని రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. అమరావతిలోని తన ఛాంబర్‌లో ప్రకాశం జిల్లా కొత్తపట్నంకి చెందిన ఆర్.భరద్వాజ రచించిన జీవన నర్తనం పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రచనలు ప్రజలను విజ్ఞానవంతులుగా చేయాలని, మూఢ నమ్మకాలు ఛాందసవాదాలను పెంపు చేయరాదని, అసత్యాలను ప్రచారం చేయరాదన్నారు. కూటమి ప్రభుత్వం కళాకారులకు రచయితలకు తగిన ప్రోత్సాహం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు రచయిత భరద్వాజ మాట్లాడుతూ తాను రచించి రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రదర్శించి వివిధ కళాపరిషత్‌లలో బహుమతులు పొందిన 6 అత్యుత్తమ నాటికలను సంకలనంగా రూపొందించి జీవన నర్తనం పేర సంకలనాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు కార్యక్రమంలో జర్నలిస్టులు ఆర్‌వి రాజశేఖర్, వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యావకాశాలను అందిపుచ్చుకోవాలి

డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకొని సమగ్ర అభివద్ధిని సాధించాలని డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని జి.కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన పేరెంట్, టీచర్స్ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని వక్తలు పేర్కొన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం పెరిగితే పాఠశాలల పురోగతి వేగవంతమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఏ.గాయత్రీదేవి, ఎంఈఓ-2 సరస్వతి, ఎస్ఎంసి చైర్మన్ ఎం. జగదీష్ కుమార్, పూర్వ విద్యార్థులు, దాతలు మరియు బాలల హక్కుల కమిషన్ ప్రతినిధి ఎన్ రామాంజనేయులు వంటి పలువురు హాజరై విద్యా పురోగతిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల్లో అద్భుత ఫలితాలు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా సన్మానించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన లైబ్రరీ పుస్తక ప్రదర్శన, భాషా ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని మదర్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు శుక్రవారం పోషకాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మదర్ ల్యాండ్ సొసైటీ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కూరపాటి నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో లారీ యూనియన్ ప్రెసిడెంట్ చిగురుపాటి శేషగిరి, యూనియన్ నాయకులు పటేల్, టిడిపి మండల అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య, శీలం రమణయ్య, పామర్తి మాధవరావు, మించల సింగయ్య పాల్గొన్నారు.

పోషకాహారం అందజేస్తున్న దృశ్యం

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారుడికి టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం అందజేశారు. ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన తలప్రోలు శ్రీరామూర్తికి రూ.53,786 చెక్కును ఆమె అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

విద్యతోనే విజ్ఞాన సముపార్జన

- తల్లిదండ్రులే తొలి గురువులు
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల
- ఉత్సాహంగా మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యతోనే ప్రతి విద్యార్థికి విజ్ఞాన సముపార్జన అందుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. పిల్లల ఎదుగుదలకు తల్లిదండ్రులే గురువులని పేర్కొన్నారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పాఠశాల ఆవరణలోని సరస్వతి తేవి విగ్రహానికి ఎమ్మెల్యే దామచర్ల పూలమాల వేశారు. విద్యార్థుల సైన్స్ ఫెయిర్‌ను సందర్శించి విద్యార్థుల ప్రదర్శించి ఎగ్జిబిట్లను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లా డుతూ రాష్ట్రంలో విద్యాభివద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కషి చేస్తోందని తెలిపారు. విద్యాభివద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో తల్లికి వందనం పథకంలో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాలో 87 వేల కోట్లు నిధులు జమ చేశారన్నారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గమని, నేటి కాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్ల వాడకంతో వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. విద్యాభివద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. చదువే భవిష్యత్తులో పిల్లలకు మంచి ఆస్తి అని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, కార్పొరేటర్ ఆదిపూడి శంకర శాండిల్య, టిడిపి నాయకులు శింగరాజు రాంబాబు, పల్లపోతు వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వ రెడ్డి, పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. రాధిక, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా..

శింగరాయకొండ: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. శుక్రవారం నాడు శింగరాయకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులకు సంబంధించి విద్యపై అక్కడ ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ వరకు ఉందని విద్యార్థినీలకు విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పాలన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కార్పొరేట్ పాఠశాలల్లో జరిగే ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యా ర్థినుల ప్రోగ్రెస్ కార్డులు వివరాలు విద్యార్థుల చదువుపై ఉన్న శ్రద్ధ ప్రతి విషయాన్ని ఈ మీటింగులు తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు ఈ వ్యవహారం అంతా కేవలం కార్పొరేటర్ పాఠశాలల్లో ఉండేదని, దానిని ప్రభుత్వ పాఠశాలలోకి తీసుకొచ్చి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమైక్యతను పెంచడం జరుగుతోందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలని దానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో గురుకుల జిల్లా కోఆర్డినేటర్ డి.జయ, ఒంగోలు ఆర్డీవో ప్రసన్నలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ జెడి సిహెచ్.శ్రీనివాసరావు, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

'జలజీవన్ మిషన్' నిధులు మంజూరు

ప్రజాశక్తి - పంగులూరు

ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు

జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలో 338 పనులకు రూ.139 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, మండల ప్రత్యేక అధికారి ఎం అనంతరాజు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. మంజూరైన 338 పనుల్లో 42 పనులు ఇప్పటికి ఇంకా మొదలు కాలేదని తెలిపారు. మొదలైన పనులకు రూ.20 కోట్ల నిధులు పెండింగులో ఉండగా రూ.5కోట్లు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఇంకా రూ.15 కోట్ల నిధులు రావాల్సి ఉందని తెలిపారు. డబ్బులు ఆలస్యం కావడంతో మిగిలిపోయిన 42 పనులకు టెండర్లు వేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని తెలిపారు. అందువల్లనే ఆ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద సచివాలయాల వద్ద కమ్యూనిటీ మరుగుదొడ్లు 398 మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 2026 మార్చి నెలలోపు కొన్ని నిర్మాణాలు పూర్తవుతాయని, డిసెంబర్‌లోపు మొత్తం పూర్తి చేస్తామని చెప్పారు. సామూహిక మరుగుదొడ్లు కూడా 344 మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 209 నిర్మాణాలు పూర్తయ్యాని తెలిపారు. 135 మరుగుదొడ్లు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఇవి రైతు సేవా కేంద్రాలు, హాస్పిటల్స్, బస్టాండ్లు, దేవాలయాలు, సామాజిక భవనాలు, మొదలైన చోట్ల నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో 265 గ్రామాలు ఉంటే వాటిలో 176 గ్రామాలను ఓడిఎస్ గ్రామాలుగా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఆ గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. గ్రామాల్లోని ఆర్ఒ ప్లాంట్లను నిర్మించుకునేటప్పుడు పంచాయతీ అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతి తీసుకొని నిర్మించుకోవాలని చెప్పారు. వాటిని పరిశీలించే బాధ్యత, పరీక్షించే బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్ దేనని అన్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో రక్షిత మంచి నీటి ట్యాంకులు ఉన్నప్పటికీ, ఏళ్ల తరబడి నీటి సరఫరా జరగటం లేదని అన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల ద్వారా ఆ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె స్వరూపరాణి పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - బాపట్ల

డిఎంహెచ్ఒ విజయమ్మ

స్క్రబ్ టైఫస్ వ్యాధి రికెట్టియా అనే సూక్ష్మ క్రిమి వలన సంక్రమించే ఈ వ్యాధి పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ శుక్రవారం తెలిపారు. ఈ వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులు, ఎలుకలు, చుంచు ఎలుకలు, పందికొక్కుల శరీరంపై ఆశ్రయించి రక్తం పిల్చుతూ పరాన్న జీవులుగా నివశిస్తాయని తెలిపారు. ఈ బాక్టీరియా మనిషిని కుట్టిన 10 రోజులకు ఈ వ్యాధి సోకు తుందని అన్నారు. ఎలుకలు సంచరించే ప్రాంతాల్లో ఈ బ్యాక్టీరియా చేరుతుందని అన్నారు. ప్రధానంగా గృహాల్లో ఎలుకలు, పందికొక్కులు, చుంచులు లేకుండా చూసుకోవాలని అన్నారు. కంటికి కనిపించని బ్యాక్టీరియాతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధి సోకితే తీవ్ర తలనొప్పి, జ్వరం, తీవ్ర వంటినొప్పులు శరీరంపై దద్దుర్లు, కండ్లకలక వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. రక్త పరీక్షల ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని అన్నారు. ఎలుకలను గృహాల్లో లేకుండా నిర్మూలించాలని అన్నారు.

కాలువకట్టపై నిర్మాణాలు తొలగించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని ఎన్ఎస్‌పి కాలువ కట్టపై మిని బైపాస్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు గ్రావెల్ నిర్మాణం చేపట్టనుననట్లు అధిరానేలే తులిసానేజ ఎన్ఎస్‌పి కాలువ కట్టపై అక్రమంగా నివశిస్తున్న కుటుంబాలు ఈనెల 20లోపు స్వచ్ఛంధంగా తమ నిర్మాణాలు తొలగించుకొవాలని అధికారులు సూచించారు. ఖాళీ చేయకపోతే పురపాలక సిబ్బందితో తొలగిస్తామని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

ఇంకొల్లులో మాట్లాడుతున్న డైరెక్టర్ రమేష్‌బాబు

కారంచేడులో మాట్లాడుతున్న బొప్పూడి ప్రసాద్

చెరుకుపల్లిలో పిటిఎం సమావేశం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మార్కెటింగ్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తోపాటు తల్లి, దండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు. పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, తహశీల్దారు ఎన్ఎస్‌వి శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎ అధికారి సాగర్, ఎంఇఒ సామ్రాజ్యం, ఎ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు. హెచ్ఎం జి బాలకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ తిమోతి, కరి శ్రీనివాసరావు, బోడంపూడి సుబ్బారావు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. పావులూరు జెడ్‌పి హై స్కూల్లో హెచ్ఎం ఎం సత్యనారాయణ, దుద్దుకూరు, గంగవరం, ఇడుపులపాడు, పూసపాడు, గంగవరం ఎస్‌వికెఎస్ హై స్కూల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

పర్చూరు : ఉన్నతమైన విద్యను అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నియోజక వర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న తెలిపారు. మండలంలోని ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో మెగా పిటిఎం ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. 9వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థికి రూ 500 నగదు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, సర్పంచి తిరుమలేశ్వరరావు, ఎంపీటీసీ షేక్ కరీముల్లా, ఎస్ఎంసి చైర్మన్ మదర్ సాహెబ్, హెచ్ఎం వసుంధర దేవి, హెూమియో వైద్యులు చంద్రశేఖర్, స్టాఫ్ సెక్రటరీ బత్తుల రామకోటిరెడ్డి పాల్గొన్నారు. చెరుకూరు ఉన్నత పాఠశాల్లో పేరెంట్ టీచర్స్ మీటింగు శుక్రవారం నిర్వహించారు. ఎంఇఒ ఎ శివకోటేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలు, కంప్యూటర్ ల్యాంబ్ పరిశీలించారు. హెచ్ఎం బెంజిమెన్ అధ్యక్షత వహించారు. అల్యూమిని యం అసోసియేషన్ సభ్యులు సింగయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ శివయ్య, ఎంపిటిసి వీరయ్య, తెలుగు ఉపాధ్యాయులు డిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలోని కుంకులమర్రు, కారంచేడు, కొడవలి వారిపాలెం పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బొపూడి బాల ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ షేక్ బషీర్, రావి శేషయ్య, కొడవలి వారిపాలెం హెచ్ఎం ఉమామహేశ్వరరావు, కొసరాజు సురేంద్రబాబు, పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి : తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపట్ల శ్రద్ధ చూపిస్తే వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని, కూటమి పాలనలో బంగారు భవిష్యత్తుకు రాజమార్గంగా ఉందని టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు కెజిబివిలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆమె టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో కలిసి పాల్గొన్నారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల నమస్కరించారు. కెజిబివి ప్రిన్సిపాల్ ఆవుల సునీత, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి జాన్సన్, పి శ్రీనివాసులు, సిఐ వై రామరావు, తహశీల్దారు ఎల్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ ఎం శ్రీదేవి, ఎంఈఓ1 షేక్ కాలేషావలి, ఎస్ఐ కె కమలాకర్, దర్శి ఎఎంసి చైర్మన్ దారం సుబ్బారావు, వైస్ చైర్మన్ కోడిగ మస్తానరావు, టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు సుంకర రాఘవరెడ్డి, సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు మేదరమెట్ల వీరనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ దార్ల సునీత, మాజీ జడ్పీటీసీలు కొక్కెర నాగరాజు, నీటి సంఘం డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, టిడిపి నాయకులు బేతపూడి రామారావు, తాతపూడి తెల్లయ్య పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. చెరుకుపల్లిలో ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, ఎంఇఒలు పి లాజర్, టి నవీన్ కుమార్, ఎంపిఆర్‌డికెజి ఎ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం సుధారాణి అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు రెగ్యులర్‌గా తమ పిల్లలు పాఠశాలకు హాజరవుతున్నది, లేనిది గమనించాలని కోరారు. అంతేగాక పాఠశాలకు తరచుగా వచ్చి ఉపాధ్యాయులతో తమ బిడ్డల ప్రగతిని తెలుసుకోవాలని కోరారు. అంతేకాక విద్యార్థుల హాజరు 75 శాతం కన్నా తక్కువగా ఉంటే తల్లికి వందనం వర్తించదని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సత్యానందం, జిసిడిఓ చారులత, ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, దినేష్ కుమార్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల్లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. తహశీల్దారు మేకా శ్రీనివాసరావు, డిటి శాంతలక్ష్మి, కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, పులికొండ రాజేష్ కుమార్, ఎస్ఎంసి చైర్ పర్సన్ అత్తోట సుగుణ కుమారి, హెచ్ఎం చందలూరు రామకోటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దారు దంపతులను సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫిజికల్ సైన్స్ ల్యాబ్, నాచురల్ సైన్స్ లాబ్, గేమ్స్, కంప్యూటర్, లైబ్రరీ ప్రదర్శన తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న పర్చూరు ఎంఇఒ శివకోటేశ్వరరావు

సంతమాగులూరులో మాట్లాడుతున్న డిఇఒ పురుషోత్తం

తహశీల్దారు, డిటిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మహిళల సంరక్షణకే శక్తి యాప్

ప్రజాశక్తి - చీరాల

మహిళల రక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ రూపొందించి మహిళలకు అండగా ఉందని శక్తి టీం ఎస్ఐ హరిబాబు అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డీఎస్పీ మోయిన్ సూచనలతో కొత్తపేట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు శక్తి యాప్‌పై ప్రత్యేక అవగాహన కల్పించారు. వన్‌టౌన్ సీఐ ఎస్ సుబ్బారావు శక్తి బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కానిస్టేబుల్ కె సుబ్బారావు శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సమయంలో మహిళలకు అందే తక్షణ సేవలు, ఈవ్ టీజింగ్ నివారణ, బాల్య వివాహాలు అరికట్టడంలో యాప్ ప్రయోజనాలు వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరు ఇబ్బంది పెట్టినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ఫేక్ న్యూస్ నమ్మవద్దని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112 హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేస్తే తక్షణం చట్టపరమైన చర్యలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేష్ బాబు, పాఠశాల అభివృద్ధి కమిటి చైర్మన్ జి నాగేశ్వరరావు, శంభు ప్రసాద్, న్యాయవాది తులసీరాం, హెచ్ఎం జి శ్రీనివాసరావు, ఎస్ఎంసి చైర్మన్ విక్టోరియా రాణి, పంచాయతీ సెక్రటరీ టి వెంకటేశ్వర్లు, పిఇటి సీతాదేవి, హనుమంతరావు, ఉపాధ్యాయులు హేమంత్‌కుమార్, నాగేంద్రరావు, శివప్రసాద్, ఎస్ఐ ఎ హరిబాబు, కానిస్టేబుల్ కె సుబ్బారావు, పిసి సునీత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

శక్తియాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ హరిబాబు

రఘురామరాజు వ్యాఖ్యలు అభ్యంతరకరం

ప్రజాశక్తి - పర్చూరు

సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎయిమ్) అధ్యక్షుడు కూరాకుల ఇస్సాకు బాబు ఖండించారు. బ్యాంకుల్లో రూ.వేల కోట్ల రుణాలు పొంది ఎగ్గొట్టిన రఘురామ కృష్ణంరాజు ఈ విధంగా మాట్లాడటం తగదన్నారు. సునీల్ కుమార్‌పై వ్యక్తి గత కక్షలు పెంచుకొని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

టిడిపి నేతలకు వేదిక ఇచ్చేందుకే పిటిఎం

ప్రజాశక్తి - పర్చూరు

కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్స్ మీటింగ్' కార్యక్రమం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాకుండా తెలుగుదేశం నాయకులకు వేదిక కల్పించే రాజకీయ ప్రదర్శన మాత్రమేనని వైసిపి విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్ విమర్శించారు. వైఎస్ జగన్ పాలనలో నాడు, నేడు ద్వారా పాఠశాలలు సుందరీకరణ, ఇంగ్లీష్ మీడియం, మానిటర్లు, ట్యాబ్లు, తాగునీటి ప్లాంట్లు, పౌష్టికాహార భోజనం వంటి విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క బడికి కూడా కొత్త అభివృద్ధి పనులు జరగలేదని పేర్కొన్నారు.

మార్కెట్ యార్డు ఆదాయానికి గండి

సిబ్బంది చేతివాటంతో కోల్పోతున్న ఆదాయం

ప్రజాశక్తి - ఇంకొల్లు

పర్చూరు మార్కెట్ యార్డు పరిధిలో చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. వ్యాపారులు శీతల గిడ్డంగుల్లోని ఎండుమిర్చి కొనుగోలు చేసి తరలిస్తున్నప్పటికీ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది సెస్ వసూలు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల పేరుతో వ్యాపారుల వద్ద అమ్మకపు రుసుం వసూలు చేయకుండా వదిలేస్తున్నారు. పర్చూరు ఎఎంసి పరిధిలో 34 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయి. వాటిలో ఇంకొల్లు పరిధిలో 20కిపైగా ఉన్నాయి. వీటితోపాటు ఉప్పుగుండూరు, పెద్ద నందిపాడు, మార్టూరు ప్రాంతాల్లో కూడా శీతల గిడ్డంగులు ఉన్నాయి. అయితే వ్యాపారులు శనగలు తోపాటు మిర్చి కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకుంటున్నారు. ధర వచ్చినప్పుడు ఎగుమతి చేసుకుంటున్నారు. లేదా గుంటూరు మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు. గత కొన్నేళ్లుగా మారు వ్యాపారం చేస్తున్నారు. ప్రధానంగా మిర్చి వ్యాపారులు రైతుల ముసుగులో యార్డుకు చెల్లించాల్సిన సుంకం చెల్లించకుండా తరలిస్తున్నారు. సహజంగా ఒక్కొక్క లారీకి అందులోని సరుకు పరిమాణాన్ని బట్టి మార్కెట్ రూ.13 వేల నుంచి రూ.15వేల వరకు వ్యాపారులు కొనుగోలు రుసుం చెల్లించాల్సి ఉంది. ఇంకొల్లు, పర్చూరు, అడుసుమల్లి, కారంచేడు ప్రాంతాల్లో మార్కెట్ యార్డు చెక్ పోస్టుల వద్ద ఈ సెస్ వసూలు చేయాల్సి ఉంది. అందుకు సంబంధించి రసీదు చెక్ పోస్ట్ వద్ద సిబ్బందికి వ్యాపారులు చూపించాలి. అయితే సిబ్బంది చేతివాటంతో ఈ ఆదాయానికి గండిపడుతుంది. సిబ్బంది ఒక్కొక్క లారీకి రూ.2వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేసుకుని జేబులో వేసుకుంటున్నారు. వాస్తవంగా రైతులు ఈ సెస్ కట్టవలసిన అవసరం లేదు. అందుకు రైతు ఆధార్ కార్డు, వీఆర్ఓ ధ్రువీకరణ పత్రం, పొలం పాస్ బుక్ జిరాక్స్ చెక్ పోస్ట్ తనిఖీ సిబ్బందికి చూపించాలి. అయితే చెక్ పోస్ట్ వద్ద వ్యాపారులు రైతుల పేరుతో ధ్రువీకరణ పత్రాలు చూపిస్తున్నారు. సిబ్బంది కూడా వ్యాపారుల వద్ద రసీదులు పట్టించుకోకుండా రైతుల పేరుతో ధ్రువీకరణ పత్రాలపై మామూళ్లతో పంపిస్తున్నారు. రైతుల వద్ద కూడా రూ.200 నుంచి రూ.500 వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే అదునుగా వ్యాపారులు రైతు ఫారాలు చూపించి సిబ్బంది చేతివాటంతో సెస్ చెల్లించకుండా తరలిస్తున్నారు. వాస్తవంగా పర్చూరు ఎఎంసికి రూ.3కోట్లకుపైన సెస్ రుసుం లేక అమ్మకపు రుసుం రూపంలో ఆదాయం ఒక్క మిర్చికే రావాల్సి ఉంటుంది. సిబ్బంది అక్రమ వసూళ్లతో రూ.కోటికిపైగా నష్టపోతున్నట్లు తెలిసింది.

రైతుల సొమ్ములో వడ్డీ కోత

చెక్ అక్రమ వసూళ్లు అలా ఉంటే మిర్చి వ్యాపారులు రైతులకు తమ సరుకు అమ్మినప్పుడు నగదు రైతుకు ఇవ్వటం లేదు. నగదు ఇచ్చినప్పుడు రైతుకు ఇచ్చే సొమ్ములో కోత విధిస్తున్నారు. ఇందుకు రూ.లక్షకు రూ.వెయ్యి రైతు వద్ద వసూలు చేస్తున్నారు. లేదంటే కొనుగోలు చేసిన సరుకు నగదు వెంటనే ఇవ్వకుండా 15 నుంచి 20 రోజులు గడువు విధిస్తున్నారు. గుంటూరు మార్కెట్ యార్డులో అయితే రూ.లక్షకు రూ.2వేల నుంచి రూ.3వేలు వసూలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు.

అక్రమ వసూళ్లు నా దృష్టికి వచ్చింది : ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు

చెక్ పోస్టుల వద్ద మార్కెట్ యార్డ్ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు ప్రజాశక్తికి తెలిపారు. కోల్డ్ స్టోరేజీల వద్ద రైతులకు నగదు ఇచ్చినప్పుడు వడ్డీ పేరుతో నగదులో కోత విధిస్తున్న సంగతి తమ దృష్టిలో ఉందని అన్నారు. తను చైర్మన్ పదవి చేపట్టినప్పటి నుంచి ఈ అక్రమ వసూళ్లపై దృష్టి సారించినట్లు తెలిపారు. సిబ్బందికి నచ్చచెప్పి నియంత్రించినట్లు తెలిపారు. రూ.2వేల కోసం యార్డుకు వచ్చే రూ.15వేల ఆదాయం పోగొట్ట వద్దని చెప్పానని అన్నారు. యాడ్ ఆదాయం బాగా ఉంటేనే సిబ్బంది జతవత్యాలు, నిర్వహణ పోను మిగిలిన సొమ్ము రైతుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని అన్నారు. ఆదాయం బాగా ఉంటే సిబ్బందికి అదనంగా బోనస్ రూపంలో ఇవ్వవచ్చని తెలిపారు.

మాట్లాడుతున్న కోన రఘుపతి

టిడిపి నాయకులే వ్యతిరేకిస్తున్నారు

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను టిడిపి నాయకులు అంతర్లీనంగా వ్యతిరేకిస్తున్నరని వైసిపి జిల్లా అధ్యక్షులు మెరుగ నాగర్జున, మాజీ ఉపసభాపతి కోన రఘుపతి అన్నారు. వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం భేషజాలకు పోయి వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ పట్ల ప్రజా వ్యతిరేకత గమనించాలని కోరారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరిస్తున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలలు ప్రభుత్వమే నిర్వహించాలని ప్రజలు అంగీకారం తెలుపుతూ సంతకాలు చేశారని అన్నారు. జనసేన, తెలుగుదేశం నాయకులే వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము సైతం సంతకాలు చేస్తామని ముందుకు వస్తున్నారని అన్నారు. తాము సంతకాలు చేసే ఫోటోలు తీయొద్దని చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ప్రైవేటీకరణ పేరుతో అనుయాయులకు ప్రయోజనం చేకూర్చే విధానాలకు స్వస్తి చెప్పి ప్రభుత్వమే వైద్య కళాశాలలు నిర్మించి నిర్వహించాలని అన్నారు. ఈనెల 13న పట్టణంలోని డిఎంపల్లి నుండి చీలు రోడ్డు సెంటరు వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం తాడేపల్లికి సంతకాల సేకరణ ప్రతులను తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జరుగుతున్న ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బాపట్ల వైద్య కళాశాలను కాపాడుకోలేకపోతే అభివృద్ధి నిరోధకంగా మారుతుందని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కోకి రాఘవరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కాగిత సుధీర్ బాబు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న మృతుని బంధువులు

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుని కుటుంబ సభ్యులు, దళిత సంఘాలు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. చెరుకుపల్లి ప్రధాన రహదారిలో ఐలాండ్ కూడలిలో మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అమర్తలూరు మండలం ఇంటూరుకు చెందిన కె ప్రేమ సుధీర్ గత నెల నవంబర్ 14న చెరుకుపల్లి, తెనాలి రహదారిలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందగా గాయాలైన చోట ఇన్ఫెక్షన్‌తో గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, యువకుడిని ఢీకొట్టిన వారిపై చర్యలు తీసుకోని కోరుతూ ఇంటూరు గ్రామస్తులు, మృతుని బంధువులు, దళిత సంఘాల నేతృత్వంలో ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న రేపల్లె డిఎస్పి టి శ్రీనివాసరావు, రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జున రావు, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్, నగరం ఎస్ఐ తదితరులు బాధిత కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులతో మాట్లాడారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మూడు గంటలపాటు రాస్తారోకో నిర్వహించడంతో చెరుకుపల్లి సెంటర్లో పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన అనంతరం పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేయడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా జరిగాయి.

వాడీవేడిగా వర్క్స్ కమిటీ సమావేశం

- వర్క్స్ కమిటీ ఎంపికపై సభ్యుల అభ్యంతరం
- పాలకవర్గానికి తెలియకుండా సభ్యుల ఎంపికా
- సమావేశం నుండి సర్పంచి సైతం వాకౌట్
- వివాదాస్పదమైన వర్క్స్ కమిటీ ఎంపిక

సమావేశంలో ప్రశ్నిస్తున్న వార్డు సభ్యులు వీరయ్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు తెలియకుండా వర్క్స్ కమిటీలో సభ్యులను ఏ విధంగా నమోదు చేస్తారని పలువురు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రం మేజర్ పంచాయతీ భట్టిప్రోలు పంచాయతీలో వర్క్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించ తలపెట్టారు. సర్పంచి చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో వార్డు సభ్యులతో పాటు ఇరువురు సామాజిక కార్యకర్తలు, ఇరువురు మాజీ సైనిక ఉద్యోగులు ఉంటారు. గత నాలుగున్నరేళ్లుగా కొనసాగుతున్న వర్క్స్ కమిటీ సభ్యుల్లో కొందరిని తొలగించి నూతనంగా మరో ముగ్గురిని కమిటీలో నమోదు చేశారు. ఈ నూతన కమిటీ సభ్యులు పంచాయితీ పాలకవర్గంకు తెలియ కుండానే ఎవరు నమోదు చేశారని కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్ సైతం తమకు ఎలాంటి సమాచారం లేకుండా, పంచాయితీ బోర్డులో తీర్మానం చేయకుండా నూతన సభ్యులను ఎలా నమోదు చేశారో చెప్పాలని కార్యదర్శిని కోరారు. కార్యదర్శి తాను జూలై నెలలో బాధ్యతలు చేపట్టానని, అప్పటికే ఈ వర్క్స్ కమిటీ సభ్యులు నమోదు కాబడి ఉన్నారని వివరించారు. అయితే గత నాలుగున్నరలుగా ఉన్న కమిటీ రికార్డులు బయటకు చూపించాలని పలువురు పట్టుపట్టారు. కార్యదర్శి మాంజీ నాయక్ తన వద్ద పాత రికార్డులేవి లేవని, తనకు అలాంటివేమీ తనకంటే ముందు ఉన్న కార్యదర్శులు అప్పగించలేదని చెప్పారు. కార్యాలయంలో కార్యదర్శి ఆధ్వర్యంలో ఉండవలసిన రికార్డులు ఏ విధంగా మాయం అయ్యాయని సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయాన్ని బహిర్గత పరచాలని పలువురు సభ్యులు కమిటీ సమావేశం నుండి వాకౌట్ చేశారు. అదే రీతిలో సర్పంచ్‌కి, వార్డు సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో సర్పంచ్ అర్థాంతరంగా సమావేశం నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సర్పంచి రవి కిరణ్మయి మాట్లాడుతూ అభివృద్ధి కోసం కమిటీ తీర్మానం చేసుకొని పనులు చేపట్టడం సమంజసమేనని, కానీ పాలక వర్గ సభ్యులకు తెలియకుండా కొత్త సభ్యులను నియమించటమేటని ప్రశ్నించారు. గ్రామంలో తమకు సంబంధం లేకుండానే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారని, దానికి ఇప్పుడు అడ్డంకి చెప్పలేదని అన్నారు. కానీ పాలకవర్గ సభ్యులకు తెలియకుండా నూతన సభ్యులను వర్క్స్ కమిటీలో నమోదు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోసారి పంచాయతీ బోర్డు సమావేశం ఏర్పాటు చేసి వర్క్స్ కమిటీలో పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉందని వివరించారు. గతంలో పనుల నిర్వహణలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణల నేపధ్యంలో పనుల రికార్డులు, నిధుల వినియోగ రికార్డులు పరిశీలన జరిగిన నేపధ్యంలో వివాదం చర్చనీయాంశమైందిన

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - చీరాల

ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య స్వయంగా హాజరై ప్రజల వద్దకు చేరుకుని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా 165 అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. అందులో ఇంటి నిర్మాణాలు, ఇంటి స్థలాల కోసం 110, పింఛన్ల కోసం 40, ఇతర సమస్యలపై 15 అర్జీలు లభించాయని చెప్పారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆప్కో చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటలతో మానసిక వికాసం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం ప్రాథమిక పాఠశాల మైదానంలో అనంతవరం వాలి బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు శుక్రవారం ప్రారంభించారు. ఎస్‌సిఆర్‌టి సొసైటీ నియోజకవర్గ కన్వీనర్ రాము అధ్యక్షత వహించారు. ఎంఇఒ సిహెచ్ గోపి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు యువకులు చదువుతో పాటు ఆటలు ఆడాలని అన్నారు. ఆటల్లో నైపుణ్యం కనపరిస్తే డిఎస్‌సి వంటి పోటీ పరీక్ష వ్రాయకుండానే ప్రభుత్వ ఉద్యోగంలో చేరవచ్చని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా బహుజన నాయకులు, అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మైలా చిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటల్లో నైపుణ్యం కనపరిస్తే జీవితంలో ఉన్నత స్థానం పొందవచ్చని అన్నారు. పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో బహుజన నాయకులు సాతులూరి ఉదయ్ భాస్కర్, పోటీల నిర్వహణా కమిటీ కన్వీనర్ అభి, క్రీడాకారులు సురేష్, బచ్చు రాజు, ఎం మహేష్, ధనుంజయ్ వర్మ, రాకేష్, రాజేష్, సాంబయ్య పాల్గొన్నారు.

పతకాలు స్వీకరిస్తున్న కూరాళ్ల నాగ సైదేశ్వరి

విజేతకు బంగారు పతకం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భగవద్గీత పోటీ పరీక్షల్లో భట్టిప్రోలుకు చెందిన కూరాళ్ళ రవికుమార్ భార్య కూరాళ్ళ నాగ సైదేశ్వరి బంగారు పతకం సాధించారు. మైసూరు గణపతి సచ్చిదానంద సద్గురు గ్రూపు ద్వారా నేర్చుకొని ఆన్లైన్ క్లాసులు విని 700 భగవద్గీత శ్లోకాలు అక్షర దోషం లేకుండా పఠనం చేసి, ఎక్కడ అడిగినా అక్కడ చెప్పే విధంగా, మైసూరు పండితులు ఘనాపాటీలు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో ఆమె విజయం సాధించారు. గీతా జయంతి సందర్భంగా మైసూరులోని దత్తాత్రేయ క్షేత్రమందు ఆమె గోల్డ్ మెడల్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా భట్టిప్రోలుకు చెందిన తూనుగుంట్ల లక్ష్మీపార్వతి, తూనుగుంట్ల చాముండేశ్వరి, బూర్లె అరుణ కుమారి, పులికొండ దేవసేన ఆండాలు, తూనుగుంట్ల నాగ సుధారాణి అభినందించారు.

సిపిఎం నేతలపై పెట్టిన

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

సిపిఎం కనిగిరి పట్టణ నాయకులపై అక్రమ కేసు పెట్టి జైలు పాలు చేయడానికి నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో నిరసిస్తూ సభ నిర్వహించారు. సభకి పట్టణ సిపిఎం నాయకులు ఆరు ఏడుకొండలు అధ్యక్షత వహించారు. నిరసన సభకి ముఖ్యవక్తగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం నాయకులపై కక్ష కట్టి పోలీస్ యంత్రాంగం కేసులు నమోదు చేయడాన్ని యావన్మందీ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం మాచవరం గురవమ్మ కేసులో కూడా ఆమెకు న్యాయం చేయాలని జోక్యం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అంశాన్ని పరిష్కరించడంలో వైఫల్యం చెందిన పోలీసు శాఖ తన వైఫల్యాన్ని తప్పించుకునేందుకు సిపిఎం నాయకులపై అక్రమ కేసులు బనాయించిందన్నారు. కనిగిరి పట్టణంలో ఇండ్ల స్థలాలు, నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులు, కార్మిక వర్గానికి కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం సిపిఎం ప్రజలను కదిలించి పోరాడుతోందన్నారు. మహిళలకు అన్యాయం జరిగిన సందర్భాల్లో జోక్యం చేసుకొని బాధితులకు అండగా నిలబడి న్యాయం కోసం పోరాడుతున్నామని తెలిపారు. కనిగిరి పట్టణంలో భూ అక్రమములు, అక్రమ కట్టడాలు, రియల్ దందాలను ఎప్పటికప్పుడు వెలికి తీసినందుకే కొందరు కక్ష కట్టారని పేర్కొన్నారు. ప్రజల తరఫున పోరాడుతుండటం కొంతమంది అధికారులకు ఇష్టం లేకనే సిపిఎం నాయకులపై కక్ష కట్టి అక్రమ కేసులు నమోదు చేశారని చెప్పారు. ప్రజల తరఫున పోరాడే వారిపై ఇలా అక్రమ కేసులు విధించడాన్ని ప్రజలు, ప్రజాసంఘాలు ప్రజాతంత్ర వాదులు, పార్టీలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ కేసుల రద్దు కోసం జరిగే పోరాటంలో అన్ని పార్టీలు, సంఘాలు, సంస్థలు, ప్రజాతంత్రవాదులు కలిసి రావాలని కోరారు. సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర విచారణ చేపట్టి సిపిఎం నేతలపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, నిర్దోషులుగా విడుదల చేయాలని కోరారు. సభలో సిపిఎం పట్టణ నాయకులు పి నరేంద్ర, ఎం మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్మారక చిహ్నాల అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ గుర్తింపు పొందిన స్మారక చిహ్నాలు, అభివద్ధికి నిధులపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానమిస్తూ పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిన పురాతన స్మారక చిహ్నాలు - పురావస్తు ప్రదేశాలు దేశంలో 3,685, ఆంధ్రపదేశ్ లో 135 ఉన్నాయన్నారు. , వీటి గుర్తింపు నిరంతర ప్రక్రియ అని, 2023 లో ఉత్తరాఖండ్, ఒడిశాలో 1, 2024 లో హర్యానాలో 2, 2025 లో ఒడిశాలో 1, జార్ఖండ్ లో 1, ఉత్తరప్రదేశ్ లో 1, మిజోరాం లో 1 గుర్తించి జాబితాలో కలిపామన్నారు. 2025 లో ఢిల్లీ లో 3, హర్యానాలో 2, మధ్యప్రదేశ్ లో 1, రాజస్తాన్ లో 2, ఉత్తరాఖండ్ లో 10 జాబితా నుండి తొలగించినట్లు తెలిపారు. పురాతన స్మారక చిహ్నాలు పురావస్తు ప్రదేశాలు అభివద్ధికి 2020-21 నుండి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్ లోని అమరావతికి రూ.33.12 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశం మొత్తంలో ప్రైవేట్ సంస్థల నిర్వహణలో మొత్తం 29 స్మారక చిహ్నాలు - ప్రదేశాలు వుండగా, ఆంధ్రప్రదేశ్ లో ఏమీ లేవని తెలిపారు. పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ప్రపంచ వారసత్వ - అంతర్జాతీయ మ్యూజియం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాలు, గాంధీ జయంతి రోజు సాంస్కృతిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్మారక చిహ్నాలు ప్రదేశాలు వద్ద తాగు నీరు, మరుగుదొడ్లు, బెంచీలు వంటి అవసరాలు ఏర్పాటు చేస్తుందని కేంద్రమంత్రి తెలియజేశారు.

మోడల్ టెస్ట్ పేపర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'పది' మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కురిచేడు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, జడ్పిటిసి ఎన్. వెంకట నాగిరెడ్డి, వైస్ ఎంపిపిలు అన్నం అరుణ, కాసింబీలు ఎంపిటిసిలు, ఎంపిడిఒ వరప్రసాద్ నాయక్, ఎంఇఒ-2 సుబ్బారావు, యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్ వలి, అధ్యక్షుడు అన్నం శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కోశాధికారి కట్ట పూర్ణచంద్రరావు, జిల్లా కార్యదర్శులు భాస్కర్, గౌరవ సలహాదారుడు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో మంత్రి స్వామి

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా తీసుకొస్తున్న సంస్కరణలే దీనికి నిదర్శనమన్నారు. శుక్రవారం నాడు టంగుటూరు మండలం, కొణిజేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్కూల్ ప్రాంగణంలోని సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు వేసి.. పుష్పాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. తరగతి గదులలో విద్యార్థులతో మంత్రి, కలెక్టర్ కూర్చొని.. వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాలో కొత్తగా రూ.92.5 కోట్లతో అదనపు తరగతి గదులను వివిధ పాఠశాలలకు మంజూరు చేశామన్నారు. త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోదన అందేలా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలనూ కల్పిస్తున్నామని, సమగ్ర అంశాలతో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, బూట్లు ఇస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. పాఠశాలలో క్రమంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణపైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.

కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ విద్యార్థుల పురోగతి గురించి ప్రత్యక్షంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొనేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను సొంతబిడ్డలుగా భావించి వారి అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు.

ఆర్డీవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులు విశ్వాసం ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, అధికారులు భోజనం చేశారు. కార్యక్రమంలో డిఇఒ కిరణ్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీనాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్‌నాయక్, కొండపి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కళావతి, సమగ్రశిక్ష ఏపీసీ అనిల్‌కుమార్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, కోఆప్షన్ సభ్యులు రామా కామయ్య పాల్గొన్నారు. గత సంవత్సరం పదోతరగతి, ఇంటర్‌మీడియట్ తెలుగు సబ్జెక్టులలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు టీచర్ ఝాన్సీలక్ష్మీభాయి తన సొంత నిధులతో ఆర్థిక ప్రోత్సాహాన్ని మంత్రి, కలెక్టర్ ద్వారా విద్యార్థులకు అందించారు.

నేడు అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6న ఉదయం 10 గంటలకు ఒంగోలు నగరంలో రెండు ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ శనివారం నాడు తెలిపారు. హెచ్ సిఎం స్కూల్ ఎదురుగా ఉన్న డా. అంబేద్కర్ విగ్రహం వద్ద, కోలాస్ హోటల్ ఎదుట ఉన్న కాంస్య విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సహా పలువురు అధికారులు నివాళులు అర్పించనున్నట్లు వివరించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ఇతర సంఘాల ప్రతినిధులు, పౌరులు పెద్దఎత్తున హాజరై అంబేద్కర్ మహాత్మునికి నివాళులర్పించాలని కోరారు.

చట్టబద్ధంగానే భూమిపై హక్కులు

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చట్టబద్ధంగానే భూమి యజమానులకు సదరు భూమిపై హక్కు కల్పిస్తున్నామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ విసి హాల్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. నిషేధిత భూముల జాబితాలో సవరణలపై కసరత్తు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. నిషేధిత భూముల జాబితాలో నమోదైన భూముల వివరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులపై సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. బాపట్ల, ఇంకొల్లు, యద్దనపూడి, వేటపాలెం, మార్టూరు, అద్దంకి మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించిన దస్త్రాలు, ఆన్ లైన్ లోని వెబ్‌పోర్టల్ ద్వారా ఆయన పరిశీలించారు. నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్ధంగానే తొలగించే ప్రక్రియను చేపట్టామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యలు రాకుండా చట్టబద్ధంగా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత ద్వారానే

పిల్లలను దత్తత తీసుకోవాలి..

కలెక్టర్ వినోద్‌కుమార్

దత్తత పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చట్టబద్ధత ద్వారా మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ అధికారిణి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా శిశుగహం నందు ఆశ్రమం పొందుతున్న ఇద్దరు పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా దత్తత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ (సిఎఆర్ఎ) ద్వారా వారి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయవలసి ఉంటుందని అన్నారు. పెళ్ళయిన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఎవరికైతే పిల్లలు ఉండరో అటువంటి వారికి దత్తత తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కారా పోర్టల్ లో వారి తాలూకు స్థితిగతులు, ఆర్థిక స్తోమత, ఆరోగ్య పరిస్థితులు, ఎటువంటి పిల్లలు కావాలి, ఏ వయసు వారు కావాలి సంబంధిత వివరాలు పొందుపరచాలన్నారు. కారా పోర్టల్ లోని జాబితాలో సీనియారిటీ ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. సిఎఆర్ఎ పోర్టల్‌లో పిల్లలను దత్తత కోసం నమోదు చేసుకున్న బెంగళూరు మరియు చెన్నై కు చెందిన దత్తత తల్లిదండ్రులకు కారా నూతన మార్గదర్శకాలననుసరించి దత్తత ఇవ్వడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కోసం మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటువంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి డి.రాధా మాధవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కష్ణ, బాలల సంరక్షణ అధికారి పురుషోత్తమరావు, శిశు గహ మేనేజర్ రోజిలిన్, దత్తత తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.